క్లుప్తంగా

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



తలుపులలో ప్రచారం చేస్తున్న నాయకులు

తలుపుల: మండల కేంద్రంలోని కుమ్మరపేట, టీచర్స్ కాలనీలలో బుధవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సేవా దళ్ జోనల్ ఇన్‌చార్జి డీకేబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. ఉత్తారెడ్డి, వార్డు మెంబర్లు మౌలా, రమేష్, ప్రభు, ఎస్టీ సెల్ కుమార్, అంజి పాల్గొన్నారు.

బాబు హామీలను నమ్మరు

కదిరి టౌన్: టీడీపీ మేనిఫెస్టో ఒక అబద్ధాల పుట్ట అని, చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలను నమ్మరని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014లో ఇచ్చిన రుణమాఫీ బాండ్లు, నిరుద్యోగ భృతి, డ్వాక్రా రుణాల మాఫీ, ఇంటికో ఉద్యోగం లాంటి హామీపై చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. చంద్రబాబు మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోదని, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ అవసరమవుతుందని ఎద్దేవా చేశారు. టీడీపీ మేనిఫెస్టోను కూటమిలోని బీజేపీ కూడా నమ్మడం లేదన్నారు.లీగల్ సెల్ నేత వెంకటరామిరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సంపంగి గోవర్ధన్ పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డిని గెలిపించండి



తగరకుంటలో ప్రచారం చేస్తున్న శైలజారెడ్డి

కనగానపల్లి: నియోజకవర్గంలో గ్రామాలను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేత తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని తగరకుంటలో వైఎస్సార్‌సీపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, అగ్రీబోర్డు చైర్మన్ వెంకటరాముడు, మండల కన్వీనర్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

కేతిరెడ్డిని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి కేతిరెడ్డి సుప్రియ ప్రజలను కోరారు. బుధవారం ఆమె 33వవార్డు మారుతీనగర్‌లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కేతిరెడ్డితోపాటు ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యర్రగుంట భాగ్యలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ బడన్నపల్లి కేశవరెడ్డి, నాయకులు దేవరకొండ రమేష్, అనిల్ రెడ్డి, వెంకటశివ, ఆటో శేఖర్, సుధాకర్, విశ్వనాథ్, సోమశేఖర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉమ్మడిశెట్టి ప్రసాద్, సాకే వీరాంజనేయులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రామగిరి మండలంలో టీడీపీకి షాక్



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

రామగిరి: మండలంలో టీడీపీకి షాక్ తగిలింది. గరిమేకలపల్లి, మంగాపురం గ్రామాలకు చెందిన పలు టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడాయి. బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మంగాపురానికి చెందిన కురుబ మురళీకృష్ణ, గరిమేకలపల్లి నుంచి బాలనాగభూషణ, కురుబ మల్లారప్ప, కురుబ ఆదిశేషు, ఉమాపతి, మాలమారుతి, అనిల్ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా టీడీపీలో ఉన్నప్పటికీ పరిటాల కుటుంబం తమకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. పార్టీ మండల కన్వీనర్ క్రా హనుమంతరెడ్డి, మండల అగ్రిబోర్డ్ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ సిద్దన్న, మహాత్మా, శివప్ప, కొల్లప్ప, ఎజ్జె ఆంజనేయులు, సోమిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బి.కొట్టాల గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వడ్డెర్లతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం బీడుమర్రి కొట్టాల గ్రామంలో ఎమ్మెల్యే తొలుత రోడ్ షో, తర్వాత ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాణాసంచా పేల్చి ఎమ్మెల్యేని పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు, జగనన్న పాలనను ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి, సంక్షేమం అందించే నాయకుడికి పట్టం కట్టాలన్నారు. 14 ఏళ్ల సీఎంగా చేసిన చంద్రబాబు ప్రజలకు గుర్తుండిపోయే పథకం ఒక్కటీ లేదన్నారు. ఇప్పుడు జగనన్న పథకాలనే కాపీ కొట్టి టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీవీ నారాయణ రెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణ, ఎంపీటీసీ ఓబుళమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు చెన్నకేశవులు, నాగరాజు, బాలక్రిష్ణ, రామ్మూర్తి, వేమ నారాయణ, నారాయణస్వామి, నారాయణ, లక్ష్మినారాయణ, వేణుగోపాల్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

బత్తలపల్లి: ధర్మవరంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి స్వగృహంలో బుధవారం బత్తలపల్లిలోని వడ్డెర కాలనీకి చెందిన 55 టీడీపీ కుటుంబాలు మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటి సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో తిరుపతయ్య, డి.లోకేష్, రాముడు, నరసింహుడు, వెంకటరాముడు, గడ్డం రాజు, రామాంజనేయులు, రాము, ఎల్లుట్ల ఆదికేశవనాయుడు, సాయి, నల్లప్ప, షరీఫ్, ఆకుల రామప్ప, పూజారి రమణ, రమణప్ప, కొండన్న, పెద్దన్న, కడిమి పెద్దన్న, ఆంజనేయులు, ప్రసాద్, సుధాకర్, బండి సురేష్, నారాయణమ్మ, పెద్దక్క, బండరాముని భార్య పెద్దక్క, లక్ష్మీదేవి, రామాంజినమ్మ, తిమ్మక్క, నాగలక్ష్మీ, ఎ.రామాంజినమ్మ, కొత్తకట్ట సుంకులమ్మ, రాములమ్మ, శాంతి, భారతి, చిన్న చౌడమ్మ, బాలమ్మ, శివయ్య, శివంపల్లి పెద్దన్న, ప్రకాష్, జోషఫ్, జయమ్మ, కాళమ్మ, పెద్దక్క, లక్ష్మీదేవి, ధనూష్, నరసమ్మ, విజయ్‌కుమార్, నరసమ్మ, కోనెమ్మ, ఈశ్వరమ్మ, అనంతమ్మ, సాయి ఉన్నారు.

నేడు దంపెట్లలో 'కేతిరెడ్డి' ప్రచారం

బత్తలపల్లి: దంపెట్ల గ్రామంలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని వారు కోరారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి..

ధర్మవరం: ఫ్యాను గుర్తుకు ఓట్లు టీడీపీ కూటమిని పారదోలాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓటర్లకు సూచించారు. పట్టణంలోని 5,6,7,8, 16,17,18 వార్డుల్లో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో ఎమ్మెల్యే కేతిరెడ్డికి ప్రజలు పూలు చల్లుతూ పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, చేనేత ప్రముఖులు కాచర్ల అంజి గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు మేనిఫెస్టోను వివరిస్తూ ఈ పథకాల వల్ల ప్రజలకు ఎంత మేలు జరిగిందో భవిష్యత్తులో మరోసారి అధికారంలోకి రాగానే ఎంత మేలు జరుగుతుందో ఓటర్లకు వివరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, 40వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, చేనేత నాయకులు, చేనేత ప్రముఖులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కాచర్ల అంజి

జగనన్నను సీఎం చేసుకుందాం



నల్లచెరువులో ప్రచారం చేస్తున్న నాయకులు

నల్లచెరువు: సంక్షేమ సారథి జగనన్న మరోసారి సీఎంగా చేసుకుందామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తల వెంకటరమణ కోరారు. నల్లచెరువు మేజర్ పంచాయతీ పరిధిలోని సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ అల్లాపల్లి లక్ష్మిదేవి ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలపించాలని కోరారు. జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వినర్ బట్టీ హైదర్‌వలి, జేసీఎస్ మండల కన్వీనర్ షమీవుల్లా, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, అగ్రీ అడ్వైజరీ చైర్మన్ ముస్తఫా, మైనార్టీ జిల్లా కార్యదర్శి నజీర్, రైతు సంఘం కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, మౌళాలి, రామాంజనేయులు, కల్లిపల్లి శ్రీనివాసులు, సూర్యనారాయణరెడ్డి, రామచంద్రా,హనుమంతురెడ్డి, మహ్మద్‌రఫీ, హెటెక్ రమణ నాయక్, శేఖర్‌రెడ్డి, బాబూరెడ్డి, ముక్కు రామాంజి, మహమ్మద్‌వలి,హైదర్‌వలి, ఉసేన్‌పీరా, పోలిస్ రెడ్డెప్ప, మధు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

కదిరి అర్బన్: కౌలేపల్లి క్వార్టర్స్‌లో బుధవారం నల్లమాడ అచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థికసాయాన్ని నాయకులు రాంప్రసాద్‌రెడ్డి, లోకేష్‌యాదవ్, మండల కన్వీనర్ ప్రకాష్, మాధవ రెడ్డి, హిదయతుల్లాఖాన్ చేతుల మీదుగా అందజేశారు.

జగనన్నతోనే పేదల కలల సాకారం



బ్రాహ్మణపల్లి పంచాయతీలో ప్రచారం చేస్తున్న మక్బూల్ అహ్మద్


•కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

తనకల్లు: జగనన్నతోనే పేదల కలలన్నీ సాకారామవుతాయని, ఆయన్ను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్ద ఎద్దులోళ్లపల్లి, పడమటివారిపల్లి, చీకటిమానిపల్లి, కురవ తాతన్నగారిపల్లి, ఇందుకూరిపల్లిలో మాజీ సర్పంచ్ బైక్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటేనే ప్రజలకు ఓ నమ్మకం, భరోసా అని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రంలో జనరంజక పాలన అందించిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి తనతో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, లీగల్ సెల్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బైక్ భాస్కర్‌రెడ్డి, లాయర్ ఫైజుల్లా, నాయకులు బడా నాగభూషణరెడ్డి, సంతోష్‌కుమార్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, బాబు, నాగిరెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, గణేష్, ప్రవీణ్, హర్ష, నరసింహులు, శ్రీనివాసులురెడ్డి, నాగరాజురెడ్డి, జయచంద్రారెడ్డి, శ్రీరాములు, రామాంజులు, పసల శ్రీరాములు, చంద్ర, మస్తాన్, బావాజీ, బాషా, నజీరుల్లా, మహదేవారెడ్డి, మోహన్‌రెడ్డి, సహదేవారెడ్డి, నరసింహులు, శ్రీనివాసులు నాయుడు, భక్తవత్సలరెడ్డి, సంజీవురెడ్డి, గణేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రామ్‌దేశాయ్, భాస్కర్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, చిదానందరెడ్డి, బీఎస్ తబ్రేజ్, బీఎస్ కలాం, బీఎస్ నిజాం, తబ్రేజ్, బాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, కొండా మల్లికార్జున, బాబా ఫక్రుద్దీన్, శ్రీధర్‌రెడ్డి, మాధవ్ రెడ్డి, శంకర్‌రెడ్డి, పూల శీనా తదితరులు పాల్గొన్నారు.

బాబు మేనిఫెస్టోతో బీజేపీకి భయం

కదిరి అర్బన్: ఆచరణ సాధ్యం కాని చంద్రబాబు మేనిఫెస్టో ముట్టుకోవడానికి కూడా కూటమి సభ్యులైన బీజేపీ భయపడుతోందని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఎద్దేవా చేశారు. బుధవారం కారెడ్డిపల్లి, కారెడ్డిపల్లితండా, బండవాండ్లపల్లి, దిగువపల్లి, కే.బ్రాహ్మణపల్లిలో నాయకులు మధుకర్‌రెడ్డి, ఇర్షాద్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాగైనా అధికారంలోకి రావాలని చంద్రబాబు మేనిఫెస్టోలో ఉన్న హామీల అమలు అసాధ్యమని బీజేపీ నాయకులు భావిస్తున్నారని, అందుకే ప్రధాని మోదీ ఫొటో వేయడానికి కూడా ఒప్పుకోలేదన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, లింగాల కృపాకర్‌రెడ్డి,జేఏసీ కన్వీనర్ లింగాల మధుసూధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, కృపాకర్‌రెడ్డి,మణికంఠనాయక్, గోపాలక్రిష్ణ, ఎస్టీసెల్ నాయకులు క్రిష్ణానాయక్,కోఆప్షన్ అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబువి బూటకపు హామీలు



పర్వతదేవరపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

•ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: అధికారం కోసం టీడీపీ నేత చంద్రబాబు ఇచ్చేవన్నీ బూటకపు హామీలు. ఆ హామీలను నమ్మి మోసపోవద్దని రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పర్వతదేవరపల్లి గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులతో కలసి గ్రామంలో తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూచిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు తిరిగి అధికారం పొందేందుకు ఎన్నికల సమయంలో బూటకపు హామీలతో మళ్లీ మనముందుకు వస్తున్నారని విమర్శించారు. 2014 ఎన్నికల్లో 600 అబద్ధపు హామీలు ఇచ్చిన చంద్రబాబు.. వాటిలో ఏ ఒక్కటి అమలుచేయలేదన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు అతడిని ఘోరంగా ఓడించారన్నారు. మళ్లీ అధికారం పొందేందుకు అన్ని పార్టీలతో కలసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. అయితే ప్రజల నుంచి సరైన స్పందన లేకపోవడంతో అబద్ధపు హామిలతో దొంగ మేనిఫెస్టో తయారు చేసుకుని ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆ మేనిఫెస్టోను సామాన్య ప్రజలు కాదు కదా.. కూటమిలో ఉన్న బీజేపీ నాయకులు కూడా నమ్మడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కూడా చంద్రబాబుకు ఓటమి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మరోసారి అఖండ విజయం సాధిండటం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు కన్వీనర్ అమరనాథరెడ్డి, ముక్తాపురం లక్ష్మీనారాయణరెడ్డి, నాగముని, అంకె లక్ష్మన్న, రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచులు సూర్యశేఖర్‌రెడ్డి, దాసరి రామకృష్ణ, వెంకటనారాయణరెడ్డి, ఓబిలేసు, స్థానిక నాయకులు డి.రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సూరి, మదన్‌గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వంశీధర్ రెడ్డి, మహానంద రెడ్డి, వెంకటరామిరెడ్డి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న వలసలు

చెన్నేకొత్తపల్లి: సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. నాగసముద్రం పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నేతలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో బి.మద్దిలేటి, బి.సుబ్బరాయుడు, బి.శ్రీరాములు, ఎం.చిరంజీవి, బి.బొమ్మన్న, ఎం.కుమార్, ఎం.ప్రకాష్, సూరి తదితరులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ జగనన్న రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పేదలందరికీ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ నర్శిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, నాయకులు ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, నారాయణ స్వామి, ఓబుశేసు, మనేరు నరసింహులు, మాడెం ప్రకాష్‌రెడ్డి, బి.అక్కులప్ప, నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, నాయకులు

చికిత్స పొందుతూ రైతు మృతి

తలుపుల: రెడ్డెంవారిపల్లిలో ఆత్మహత్యకు యత్నించిన రైతు అనంతపురంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు..గ్రామానికి చెందిన వై.ప్రసాద్ (36) తనకున్న ఆరెకరాల్లో టమాట, వేరుశనగ నాలుగేళ్ల నుంచి సాగు చేసేవాడు. ఇందుకోసం రూ.25 లక్షల దాకా అప్పులు చేశాడు. సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు కదిరికి తర్వాత అనంతపురం తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఉష, ఇద్దరు పిల్లలున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పూల శ్రీనివాసులురెడ్డి ప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే, నాయకులు



కదిరిలో ప్రచారం చేస్తున్న బీఎస్ అఖిల్ అహ్మద్

ఎన్‌పీకుంట: గోవిందురాజులపల్లికి చెందిన నలుగురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ లోకి చేరారు. బుధవారం గోవిందురాజులపల్లి, ముండ్లవారిపల్లి, కొట్టంవారిపల్లి, డి.కొత్తపల్లి, ధనియానిచెరువు, పాతూరు, హరిజనవాడ, కోటిరెడ్డిపల్లి, సోమరాజుకుంటలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన వీరలక్ష్మినాయుడు, ఎం.ప్రభాకర్‌రెడ్డి, సుకన్య, సరస్వతి టీడీపీ ని వీడి వైఎస్సార్‌సీపీ లోకి చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి పార్టీ కండువావేసి ఆహ్వానించారు.

కదిరి టౌన్: పట్టణంలోని 5,17 వార్డుల్లో కౌన్సిలర్లు రజితమ్మ ప్రణీత్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ అల్తాఫ్ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్ అహ్మద్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మక్బూల్‌తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. సీనియర్ నేత వేమల ఫయాజ్, కౌన్సిలర్లు లింగాల కృపాకర్‌రెడ్డి, ఆవుల స్వామి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు కేటీఆర్ ప్రసాద్‌రెడ్డి, బోర్‌వెల్ రాజా, గోపాలరెడ్డి, ఆసిఫ్, రఫిక్, చిన్నోడు, అశోక్, గణేష్, గంగయ్య, బాబా, యోగీశ్వర్ పాల్గొన్నారు.



ముదిగుబ్బలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ, టీచర్స్ కాలనీ, వడ్డిపేట లో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీవి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు నాయకులు చంద్రాయుడు, భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి క్రిష్టారెడ్డి, కుళ్లాయప్ప, లోకేశ్వర్‌రెడ్డి, రామక్రిష్ణ, శ్రావణి, మునిచంద్ర, లక్ష్మిదేవి, మస్తానమ్మ, జయమ్మ, పార్వతి, శ్రీనివాసులు, శ్యాం పాల్గొన్నారు.

తాడిమర్రి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదరికం నిర్మూలన సాధ్యమని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిల్లవారిపల్లి, రామాపురంలో బుధవారం ఆయన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ తదితరులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు రెండు సార్లు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెద్ద శివారెడ్డి, కుంటాల పుల్లయ్య, ఎంపీటీసీ సాకే పెద్దన్న, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయ మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, శంకరయ్య, చిన్న గుర్రప్ప పాల్గొన్నారు.